జువైనల్ హోంలో క్రిస్మస్ వేడుకలు

క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న జువైనల్ హోం డిపార్ట్‌మెంట్ డిప్యూటీ డైరెక్టర్ చార్వాక్

సైదాబాద్, డిసెంబర్ 24 : సైదాబాద్ జువైనల్ హోం డిపార్టుమెంట్ డైరెక్టర్ కార్యాలయ ఆవరణలోని రిక్రియేషన్ క్లబ్ హాల్‌లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. జువైనల్ హోం సిబ్బంది పూల్‌సింగ్, బాబూజీ, జయరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడకల్లో జువైనల్ హోం డిపార్టుమెంట్ డిప్యూటీ డైరెక్టర్ చార్వాక్ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏసీపీఎస్ నవీన్‌కుమార్, సూపరింటెండెంట్లు సంగమేశ్వర్, అష్జల్‌షా అలీ, మైథిలీ, గోపికుమార్, జ్వాల, డాక్టర్ రాజన్న తదితరులు పాల్గొన్నారు.

నేడు బాలనాథం జయంతి

ఎల్బీనగర్, డిసెంబర్ 24: జాతీయ మాలల ఐక్యవేదిక వ్యవస్థాపకుడు దివంగత ఆవుల బాలనాథం జయంతి కార్యక్రమం బుధవారం అబిడ్స్ గన్‌ఫౌండ్రీలోని సూర్యలోక్ కాంప్లెక్స్ 4వ అంతస్థులోని జాతీయ మాలల ఐక్యవేదిక రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించనున్నట్లు జాతీయ మాలల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు కరణం కిషన్, ప్రధాన కార్యదర్శి మన్నె శ్రీరంగ ఒక ప్రకటనలో కోరారు.

సర్టిఫికెట్లు అందజేత

బడంగ్‌పేట, డిసెంబర్24: రంగారెడ్డి జిల్లా జన శిక్షణ అభియాన్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్, బ్యూటీషన్ కోర్సులు పూర్తి చేసిన వారికి మం గళవారం బడంగ్‌పేటలో ఉన్న ప్రజా భవనంలో సర్టిఫికెట్లను మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అందజేశారు. కార్య క్రమంలో కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, నిమ్మల సునీత, జన శిక్షణ డైరెక్టర్ రాంమోహన్, విజయ లక్ష్మి, పద్మావతి పాల్గొన్నారు.

రైతు వెంకటేశ్వరరావుకు పుడమి మిత్ర అవార్డు

వనస్థలిపురం, డిసెంబర్ 24 : గాంధీ గ్లోబల్, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ సంస్థ అందజేసే ప్రతిష్టాత్మక పుడమి మిత్ర అవార్డు గుర్రంగూడ రైతు నాగులవంచ ప్రసన్న వెంకటేశ్వరరావుకు దక్కింది. సంస్థ ప్రతి సంవత్సరం గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సులు నిర్వహించి ఈ అవార్డులను ప్రకటిస్తోంది. 2024కు గాను వ్యవసాయ రంగంలో ఉత్తమ ఫలితాలు సాధించి ఆదర్శంగా నిలిచినందుకుగాను ఆయకు ఈ అవార్డు దక్కింది.

కాలనీల సమస్యలు పరిష్కరిస్తా

చైతన్యపురి డివిజన్‌లోని కాలనీవాసుల సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

ఎల్బీనగర్, డిసెంబర్ 24: కాలనీవాసుల సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. చైతన్యపురి డివిజన్‌లోని కాలనీల వాసులు బీఆర్ఎస్ నాయకుడు సొంటి చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో తమ సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. ఆయన మాట్లాడుతూ కాలనీవాసుల సమస్యలను ప్రణాళికాబద్ధంగా పరిష్కరిస్తామన్నారు. అన్ని మౌలిక సదుపాయాలను కల్పించడమే ధ్యేయంగా తాము ముందుకు వెళ్తున్నామన్నారు.

సైక్లింగ్‌లో సత్తా చాటిన చరిత రెడ్డి

బడంగ్‌పేట, డిసెంబర్24: మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న శ్లోకా స్కూల్‌లో 7వ తరగతి చదువుతున్న చరిత రెడ్డి సైక్లింగ్‌లో అండర్ 14 కేటగిరిలో అత్యుతమ ప్రదర్శన కనబర్చి సిల్వర్ మెడల్ సాధించారు. ఈనెల 27,28,29న జరగనున్న రాష్ట్ర స్థాయి సీఎం కప్‌కు ఎంపికయ్యారు. జిల్లా స్థాయిలో సిల్వర్ మెడల్ సాధించడంతో పాఠశాల యాజమాన్యం అభినందించారు. ఇలాంటి పతకాలు మరెన్నో సాధించాలని ఆకాంక్షించారు.

బీఆర్‌కేఆర్ విద్యార్థులు ఆయుష్ సందర్శన



ఆయుష్‌ను సందర్శించిన బీఆర్‌కేఆర్ ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల పీజీ విద్యార్థులు

సైదాబాద్: సైదాబాద్ గడ్డి అన్నారంలోని ఆయుర్వేద వైద్య విధాన పరంపర సంస్థ (ఆయుష్)ను నేషనల్ కమిషన్ ఫర్ ఇండియన్ సిస్టమ్ మెడిసిన్ (న్యూఢిల్లీ) ఆదేశాల మేరకు సంస్కార్ 2024-25 కార్యక్రమంలో భాగంగా మంగళవారం డాక్టర్ బీఆర్‌కేఆర్ ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల పీజీ విద్యార్థులు సందర్శించారని ఆయుష్ సంస్థ ఇన్‌చార్జి డైరెక్టర్ డాక్టర్ జి.పి. ప్రసాద్ తెలిపారు. బీఆర్‌కేఆర్ కళాశాల డాక్టర్ జ్ఞానేశ్వరి, ప్రొఫసర్ డాక్టర్ అరుణ, విశ్వనాథ్‌తోపాటు 35 మంది పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

డైనేజీ సమస్యలు పరిష్కరించాలి

ఎల్బీనగర్, డిసెంబర్ 24: కొత్తపేట డివిజన్‌లోని తాగునీరు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జల మండలి ఎండీ అశోక్‌రెడ్డిని కలిసి కొత్తపేట కార్పొరేటర్ పవన్‌కుమార్ మంగళవారం వినతి పత్రం అందజేశారు.

అమిత్‌షా క్షమాపణలు చెప్పాలి

బడంగ్‌పేట, డిసెంబర్ 24: సామాన్య ప్రజలకు భవిష్యత్ చూపిన మహానాయకుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్ అన్నారు. మంగళవారం బడంగ్‌పేటలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం బాలాపూర్ చౌరస్తా వరకు బీఎస్పీ అధినేత్రి మాయవతి ఆదేశాల మేరకు ఇబ్రాం శేఖర్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. నల్లా బ్యాడ్జీలు ధరించి బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఇబ్రాం శేఖర్ మాట్లాడుతూ మతోన్మాద బీజేపీ నాయకులు భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్‌ను అవమనించడం సిగ్గు చేటన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా బేషరత్‌గా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అమిత్ షాకు రాజకీయ భవిష్యత్ కల్పించిందే భారత రాజ్యాంగం అన్న సంగతి మర్చిపోతున్నారని ఆయన అన్నారు. రాజ్యాంగ బద్ధంగా వచ్చిన పదవలకు రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బీజేపీ నాయకులకు రాజ్యాంగం పై గౌరవం లేదన్నారు. మనువాద రాజకీయాలు చేస్తున్నారన్నారు. బీజేపీలో ఉన్న ఎస్సీ, ఎస్టీ ప్రజా ప్రతినిధులు, రాజకీయాలు ఎందుకు నోరు మెదపడం లేదన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ రాజ్యాంగాన్ని ఎత్తివేసే కుట్ర చేస్తుందన్నారు. అమిత్ షా రాజీనామా చేసే వరకు పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. బీజేపీకి గుణ పాఠం తప్పదన్నారు. దళిత బహుజనుల ఆగ్రహానికి గురి కాకతప్పదన్నారు. ఈ కార్య క్రమంలో బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మేందర్, రాష్ట్ర కార్యదర్శి గ్యార జగన్, దొడ్డి శ్రీనివాస్, రాములు, గ్యార నర్సింహ, బహుగుణ పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న బీఎస్పీ రాష్ట్ర కోఆర్డినేటర్ ఇబ్రాం శేఖర్

రహదారులకు మరమ్మతులు

వనస్థలిపురం, డిసెంబర్ 24 : బీఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లో దెబ్బతిన్న రహదారుల మరమ్మతులు చేపడుతున్నామని కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి తెలిపారు. డివిజన్‌లోని పలు కాలనీల్లో ముమ్మరంగా బీటీ రోడ్ల మరమ్మతులు జరుగుతున్నాయి. మంగళవారం ఆయా పనులను కార్పొరేటర్ పరిశీలించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దెబ్బతిన్న రహదారుల జాబితాను ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు తెలిపారు. మరమ్మతులు చేపట్టాలని కోరినట్లు తెలిపారు. ప్రధాన, అంతర్గత రహదాలన్నింటికి మరమ్మతులు చేపట్టినట్లు పేర్కొన్నారు. శివారు కాలనీల్లో నూతన రహదారుల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. నాణ్యతలో ఎలాంటి లోపాలు లేకుండా చూసుకోవాలని కాంట్రాక్టర్‌కు సూచించారు.

రోడ్డు మరమ్మతు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

యజ్ఞ మహోత్సవాలు ప్రారంభం

మన్సూరాబాద్, డిసెంబర్ 24: వైదిక విజ్ఞాన ట్రస్ట్ ఆధ్వర్యంలో నాగోల్ డివిజన్ పరిధి జనప్రియ ఎన్‌క్లేవ్ పార్కులో రుగ్వేద, యజుర్వేద, సామవేద హవన సహిత గజేంద్రమోక్ష ప్రవచన పాంచాహ్నిక జ్ఞాన యజ్ఞ మహోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. యజ్ఞ మహోత్సవాల్లో భాగంగా మొదటి రోజు మంగళవారం గురు వందనం, గోపూజ, గణపతిపూజ, పుణ్యాహ వచనం, పంచగవ్య ప్రాశన, దీక్షాధారణ, కలశస్థాపన, అగ్ని ప్రతిష్ఠ రుగ్వేద, యజుర్వేద, సామవేద హవనాలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వైదిక విజ్ఞాన ట్రస్ట్ వ్యవస్థాపకుడు వాడ్రేవు శ్రీనివాసరావు, ధర్మ రక్ష సంస్థ వ్యవస్థాపకులు చిట్టి హనుమత్ శాస్త్రి పర్యవేక్షణలో నిర్వహిస్తున్న యజ్ఞ మహోత్సవాలకు భద్రాచల ఆస్థాన వేద పండితులు, ఉభయ వేదాంత విద్వాన్ శ్రీ గుదిమెళ్ల మురళీకృష్ణమాచార్యులతో ప్రవచన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐదు రోజుల పాటు నిర్వహిస్తున్న యజ్ఞ మహోత్సవాలకు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని ఆహ్వానించినట్లు ట్రస్టు, జనప్రియ ఎన్‌క్లేవ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు.

అగ్నిప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న వేద పండితులు

పెట్టుబడిదారుల కొమ్ము కాస్తున్న కేంద్రం

మండల మహాసభలను ప్రారంభిస్తున్న సీపీఎం నాయకులు

కందుకూరు, డిసెంబర్ 24 : కేంద్ర ప్రభుత్వం పెట్టుబడి దారుల కొమ్ము కాస్తుందని సీపీఎం సెక్రటేరియట్ సభ్యులు మధుసూదన్‌రెడ్డి, జగదీశ్ తెలిపారు. మండల మహాసభలను సీనియర్ నాయకులు మంజయ్య జెండాను ఆవిష్కరించి ప్రారంభించిన తర్వాత వారు పాల్గొని మాట్లాడారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం కార్మికులపై అనేక నిర్బంధాలు కొనసాగుతున్నాయని, నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతుల, కార్మికుల పొట్టకొడుతుందని చెప్పారు. మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైనట్లు పేర్కొన్నారు. తక్షణమే 6 గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

సమావేశం అనంతరం మండల నూతన కార్యదర్శిగా బుట్టి బాల్‌రాజ్‌ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం మండల కమిటీ సభ్యులను నియమించారు. రాయిచెట్టు చందు, అంకగాళ్ల కుమార్, బుడ్డీరపు శ్రీనివాస్, నొముల నర్సింహ, క్రిష్ణ, నర్సింహ, శ్రీశైలం ఎన్నికైనట్లు వారు ప్రకటించారు. బాల్‌రాజ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రతి వ్యతిరేక విధానాలను ఎండగడుతూ, పార్టీని బలోపేతం చేస్తానని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలే తెలిపారు.

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

మన్సూరాబాద్, డిసెంబర్ 24: తాళం వేసి ఉన్న ఇంట్లోకి గుర్తు తెలియని దుండగులు చొరబడి బంగారు ఆభరణాలు, వెండి వస్తువులను అపహరించుకుపోయారు. ఈ సంఘటన ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. మన్సూరాబాద్, హిమపురికాలనీకి చెందిన సోమసాని సతీశ్‌రెడ్డి వృత్తిరీత్యా ప్రైవేటు ఉద్యోగం చేస్తుంటాడు. ఉద్యోగ నిమిత్తం సోమవారం ఉదయం బయటకు వెళ్లారు. విధులు ముగించుకుని రాత్రి 10.45 గంటలకు ఇంటికి చేరుకున్న సతీశ్ రెడ్డి డోర్‌కు వేసిన తాళం పగులగొట్టి ఉండటాన్ని గమనించాడు. సూట్ కేసులో భద్రపర్చిన 4 తులాల బంగారు గొలుసు, విలువైన వెండి వస్తువులు అపహరణకు గురైనట్లు గుర్తించాడు. ఇంట్లో ఎవరూ లేని సమయాన్ని అదునుగా చేసుకుని గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడినట్లు బాధితుడు సతీశ్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎల్బీనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

విలువలతో కూడిన విద్య అవసరం

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న సీఐ శ్రీనివాస్‌రావు

ఆర్కేపురం, డిసెంబర్ 24 : విలువలతో కూడిన విద్య నేటి తరం విద్యార్థులకు ఎంతో అవసరమని వనస్థలిపురం సీఐ శ్రీనివాస్ రావు అన్నారు. మంగళవారం ఆర్కేపురం భాష్యం పాఠశాల 14వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఐతో పాటు పాఠశాల సీఈవో చైతన్య హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ యువత సెల్ ఫోన్, ఐప్యాడ్, కంప్యూటర్ లాంటి వాటికి వీలైనంతవరకు దూరంగా ఉండాలని సూచించారు. వాటివల్ల విలువైన సమయాన్ని వృథా చేసుకుంటున్నారని అన్నారు. విద్యతోనే మనిషికి సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని ఆ దిశగా విద్యార్థులు ముందుకు సాగాలని తెలిపారు. వివిధ విభాగాల్లో గెలుపొందిన విద్యార్థులకు జడ్ఈవో అంకమ్మరావు, సీఐ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అప్పారావు, చాంప్స్ ప్రిన్సిపాల్ అనుపమ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఏకసభ్య కమిషన్‌ను కలిసిన బేడ బుడగ జంగం నేతలు

వినతిపత్రం అందజేస్తున్న బేడ బుడగ జంగం నాయకులు

హయత్‌నగర్, డిసెంబర్ 24 : బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి(బీజేహెచ్‌పీఎస్) ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణపై మంగళవారం బీఆర్‌కే భవన్‌లో ఏక సభ్య కమిషన్ జస్టిస్ షమీయ్ అక్తర్‌ను కలిసి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా బేడ బుడగ జంగాల సమస్యలపై ఎస్సీ-59 ఉప కులాలలోని సంచార కులాలన్నింటి కలిపి 5శాతం రిజర్వేషన్ కల్పించాలని విన్నవించారు. 1950 నుంచి ఇప్పటి వరకు రిజర్వేషన్ ఫలాలు అందలేక ఆర్థికంగా, సామాజికంగా అసమానతలకు లోనైన వెనుక బాటుతనానికి గురైన బేడ బుడగ జంగాలకు ఎస్సీ వర్గీకరణలో సముచిత స్థానం కల్పించాలని కోరారు. కమిషన్‌ను కలిసిన వారిలో బీజేహెచ్‌పీఎస్ వ్యవస్తాపక అధ్యక్షుడు సిరిగిరి మన్నెం, జాతీయ అధ్యక్షుడు కోడిగంటి నర్సింహ, కడమంచి సహదేవుడు, తూర్పాటి శ్రీనివాసులు, తూర్పాటి చిన్న కోటయ్య, గగనం రాజు, బైలుపాటి బన్నికుమార్ తదితరులు ఉన్నారు.

బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి నూతన కమిటీ

నూతన కమిటీ కార్యవర్గసభ్యులు

హయత్‌నగర్, డిసెంబర్ 24 : బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి హయత్‌నగర్ డివిజన్ కమిటీ(బీజేహెచ్‌పీఎస్) నూతన కమిటీ ఎన్నికైనట్లు తెలిపారు. నూతన కమిటీ ఎన్నికకు ముఖ్య అతిథులుగా బీజేహెచ్‌పీఎస్ జాతీయ అధ్యక్షుడు కోడిగంటి నరసింహ, రాష్ట్ర కోశాధికారి తూర్పాటి చిన్న కోటయ్య, సీనియర్ నాయకుడు కోమారి వెంకటేశ్, రాష్ట్ర నాయకులు గగనం రాజు, బైలిపాటి బన్నీ, రేవల్లి యాదగిరి, బీజేహెచ్‌పీఎస్ యూత్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సిరివాటి రమేశ్ సమక్షంలో హయత్‌నగర్ డివిజన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ గౌరవ అధ్యక్షుడిగా కొడిగంటి రామస్వామి, హయత్‌నగర్ డివిజన్ అధ్యక్షుడిగా తూర్పాటి పెద్ద కోటయ్య, ఉపాధ్యక్షులుగా కోడిగంటి విష్ణు, దుదుర్క్ వెంకటయ్య, ప్రధాన కార్యదర్శిగా మోతే వెంకటేశ్, కార్యదర్శులుగా కోడిగంటి కురుమయ్య, సహాయ కార్యదర్శిగా కోడిగంటి కృష్ణ, కోశాధికారిగా మోతే శ్రీనుతో పాటు పలువురు కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు.

ఎస్‌కేఎం హైదరాబాద్ గ్లోబల్ మర్చంట్ స్పోర్ట్స్ లీగ్ విజేతగా పుష్పక్ ఇండియన్స్

మలక్‌పేట, డిసెంబర్ 24: శ్రీ కృపా మార్కెట్ హోల్సేల్ అండ్ రిటైల్ మర్చంట్స్ అసోసియేషన్, ది హైదరాబాద్ కిరాణ మర్చంట్స్ అసోసియేషన్ బేగం బజార్, ది హైదరాబాద్ దాల్ మిల్స్ అండ్ మర్చంట్స్ అసోసియేషన్ మహారాజ్ గంజ్, ది సికింద్రాబాద్ హోల్‌సేల్ గ్రేయిన్ మర్చంట్స్ అసోసియేషన్ మోండాల ఆధ్వర్యంలో ఈ నెల ఒకటి నుంచి 22 వరకు సీఎన్ఆర్ క్రికెట్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన ఎస్‌కేఎం హైదరాబాద్ గ్లోబల్ మర్చంట్ స్పోర్ట్స్ లీగ్ సీజన్-4 క్రికెట్ పోటీల్లో పుష్పక్ ఇండియన్స్ టీం విజేతగా నిలువగా, రన్నర్‌గా చేతక్ హైజన్ బర్గ్ టీం నిలిచింది. జంట నగరాల్లోని ప్రముఖ వ్యాపారుల అసోసియేషన్ల ఆధ్వర్యంలో నగరంలో మొదటిసారి భారీ ఎత్తున నిర్వహించిన స్పోర్ట్స్ లీగ్ సీజన్ 4 క్రికెట్ పోటీల్లో 8 జట్లు పాలుపంచుకున్నాయని శ్రీకృపా మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షుడు చిక్కా చంద్రమోహన్ తెలిపారు. మంగళవారం విజేతలకు బీజేపీ ఆర్గనైజింగ్ స్టేట్ సెక్రటరీ చంద్రశేఖర్, అగ్రసేన్ బ్యాంక్ చైర్మన్ ప్రమోద్ కేడియా, పోచంపల్లి బ్యాంక్ చైర్మన్ తడక రమేశ్, వైట్ హౌజ్ షాపింగ్ కాంప్లెక్స్ అధ్యక్షుడు, మలక్‌పేట గంజ్ అసోసియేషన్ అధ్యక్షుడు చిక్కా చంద్రమోహన్ ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు బహుమతులను, ట్రోఫీలను ప్రదానం చేశారు. స్పాన్సరర్లు మొగల్ బాషా(బాస్మతి రైస్)మాణక్‌చంద్ (దరివాల్ ఫుడ్స్), ముఖేష్ బన్సల్ (అద్విక ఫుడ్స్ అల్వాల్), జితేందర్ కరుణావత్, దామోదర్ అవినాశ్, దేవుడా మనీశ్ బాటీ, వినోద్ కీమ్తి, అనిల్ కాబ్రా, గౌతం జైన్, వినయ్ జైన్, హరీశ్ బంగ్, దీపక్ కాకాని, హైదరాబాద్ కిరాణా అసోసియేషన్ కార్యదర్శి మనీశ్ బాటి, హైదరాబాద్ దాల్ మర్చంట్ అసోసియేషన్ కార్యదర్శి అనిల్ కాబ్రా, శ్రీకృపా మార్కెట్ అసోయేషన్ అధ్యక్షులు చిక్కా చంద్రమోహన్, కార్యదర్శి దీపక్ మోడీ, అడ్వయిజర్లు మహేందర్ జైన్, అశోక్ గుప్తా, సభ్యులు సురేశ్, పవన్, మహేశ్, వికాస్, సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

కల్యాణ్‌నగర్‌లో కార్పొరేటర్ పర్యటన

సైదాబాద్, డిసెంబర్ 24 : కల్యాణ్‌నగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కారించటానికి తగిన చర్యలు తీసుకోవాలని సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణారవీందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం జీహెచ్ఎంసీ, జలమండలి, శాటిటేషన్ అధికారులతో కలిసి కల్యాణ్‌నగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలనీలో అనేక ప్రాంతాల్లో లోప్రెషర్‌తో తాగునీరు సరఫరా అవుతుందని, మురుగునీటి ఇబ్బందులను తొలగించటానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ వెంకన్న, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్, జలమండలి మేనేజర్ శ్రావణ్ కుమార్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మనోహర్, శ్రీనివాస్, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.

కాలనీవాసులను అడిగి సమస్యలను తెలుసుకుంటున్న కార్పొరేటర్ అరుణారవీందర్ రెడ్డి

విద్యార్థులకు అభినందనలు

విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు నందు ఆర్మీ ఫిజికల్ అకాడమీ కృషి మరువలేనిదని సెంట్రల్ ఈస్ట్ జోన్ డీజీపీ రాందాస్ తేజావత్ అన్నారు. నందు ఆర్మీ ఫిజికల్ అకాడమీలో ఉచితంగా ఫిజికల్ శిక్షణ తీసుకొని కేంద్ర రక్షణలో ఎస్ఎస్సీ జీడీగా 60 మందికి పైగా ఉద్యోగం సాధించిన విద్యార్థులకు నందు ఆర్మీ ఫిజికల్ అకాడమీ ఆధ్వర్యంలో సన్మానసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందు ఆర్మీలో ఫిజికల్ ట్రైనింగ్ అంటే ప్రభుత్వ ఉద్యోగాలకు అడ్డాగా మారిందన్నారు.విద్యార్థుల వద్ద ఎలాంటి ఫీజు తీసుకోకుండా ఉచితంగా శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రమేశ్‌నాయక్, గోపాల్, విశ్వనాయక్ పాల్గొన్నారు. -ఆర్కేపురం, డిసెంబర్ 24 :

ఇంటింటికీ సర్వే

సైదాబాద్, డిసెంబర్ 24 : సైదాబాద్ డివిజన్ పరిధిలోని శంకేశ్వరబజార్, పల్లిగుడిసెలు, సన్‌షైన్ కాలనీల్లో మంగళవారం ఇంటింటి ఇందిరమ్మ ఇండ్ల సర్వే నిర్వహించారు. ప్రజా పాలనలో ఆరు గ్యారెంటీల కోసం దరఖాస్తు చేసుకొన్న వారి వివరాలను జీహెచ్ఎంసీ ట్యాక్ ఇన్‌స్పెక్టర్ సుకన్య ఆధ్వర్యంలో సిబ్బంది ఇంటింటి సర్వే చేస్తూ దరఖాస్తు చేసుకున్న వారి వివారాలను సేకరించి నమోదు చేస్తున్నారు. దరఖాస్తుదారుల ఇళ్ల వద్ద వారి పోటోలను తీసి యాప్‌లో వెంటనే ఆప్‌లోడ్ చేస్తున్నారు. ప్రతి రోజు సుమారు వందమంది యొక్క వివరాలను సేకరిస్తున్నామని అధికారులు తెలిపారు.

మార్కెట్ అభివృద్ధే లక్ష్యం

మలక్‌పేట, డిసెంబర్ 24: మలక్‌పేట వ్యవసాయ మార్కెట్లోని సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించనున్నట్లు హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ చెకోలే కార్ లక్ష్మి తెలిపారు. మంగళవారం పాలకవర్గ సభ్యులతో కలిసి మార్కెట్లో పర్యటించిన ఆమె వ్యాపారస్తులను, రైతులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. మార్కెట్ యార్డులను పరిశీలించిన ఆమె పెచ్చులూడుతున్న స్లాబ్‌లకు త్వరలో మరమ్మతులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు వ్యాపారులు మార్కెట్లో నెలకొన్న సమస్యలను ఏకరువు పెట్టారు. మార్కెట్లో డ్రైనేజీ సమస్యతో చాలా ఇబ్బందులు పడుతున్నామని, మురికినీరు సరుకును ముంచెత్తుతుందని, ఫలితంగా రైతులు, వ్యాపారులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందన్నారు. ఆమె మాట్లాడుత